జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 27 | మే | 2025 ◆ పేజీలు : 5

# ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి

- విధుల పట్ల నిర్లక్ష్యం పనికిరాదు.
- బాధితులను గౌరవించాలి
- ఎస్పీ రోహిత్ రాజ్



**టేకులపల్లి,మే 26,ప్రజాజ్యోతి:** స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...



# బడిబస్సు.... భద్రమేనా...!?

2 లో..

- కాలం చెల్లిన బస్సులతో విద్యార్థులకు ప్రమాదం
- విద్యార్థుల తల్లితండ్రులు తస్మాత్ జాగ్రత్త
- నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు
- జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట రమణ

రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థుల కోసం సంసిద్ధంగా ఉన్న పాఠశాలల బస్సుల సామర్థ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ బస్సుల నిర్వహణలో ఆవగింజంత నిర్లక్ష్యం కొండంత ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే పల్లె ప్రాంతంలో విద్యార్థులు కార్పోరేట్ స్థాయి పాఠశాలలకు రప్పించేందుకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రంగుల ప్రపంచాన్ని చూపిస్తూ అన్ని హంగులతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని విద్యార్థులను సురక్షితంగా దూర ప్రాంతంలో ఉన్న వారి వారి ఇంటి దగ్గరి నుంచి పాఠశాలకు చేర్చి తిరిగి ఇంటికి పంపించే బాధ్యత మా పాఠశాలదే అని అందుకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థుల తల్లితండ్రులకు చెప్పినంతగా నిబంధనలను పాటించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారు.

◆ కొత్తగూడెం, ప్రజాజ్యోతి



# శిక్షణ కేంద్రానికి హాజరైన సర్వేయర్లు

లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణా తరగతులు ప్రారంభించిన కలెక్టర్

సర్వేయర్లు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 26, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన 426 మంది అభ్యర్థులకు నేటి నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. ప్రభుత్వ కొత్త భూ రికార్డుల

మిగతా 2 లో...

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషిచేయాలి

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, మే 26 (ప్రజాజ్యోతి):** ఆదివాసీ గిరిజన గార్మాల నుంచి గిరిజన దర్బార్. లో తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అరుహలై ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులకు ఐటీడీఏ పీవో రాహుల్ వివరించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపి అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మిగతా 2 లో...

# సత్తుపల్లి ఆర్టిసి బస్సు, పలు గ్రామాలలో సిసి రోడ్లు ప్రారంభం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**గుండాల, మే 26, ప్రజాజ్యోతి :** ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతని ఇస్తుందని పినపాకా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గుండాల మండలంలో శెట్టిపల్లి గ్రామ పంచాయతీలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను గుర్తించి వాటి అభివృద్ధికై కృషి చేస్తానని అందులో భాగంగానే ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యం లేక పోవడంతో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సును ప్రారంభించడం జరిగిందని, ఈ బస్సు ఇల్లందు నుండి శెట్టిపల్లి మీదగా గుండాల వెళుతుందని,

మిగతా 2 లో...

## ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి






(మొదటి పేజీ తరువాయి...)

స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. వచ్చిన ఫిర్యాదుపై వెంటనే బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సమస్యలు సష్టించే వారిపై ప్రత్యేక దష్టి సారించాలని కోరారు. స్టేషన్ పరంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. దొంగతనాల నివారణ కోసం నేను సైతం కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ ఆవరణను వారానికి ఒకసారి శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్ , ఎస్సై ఏ. రాజేందర్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రానికి హాజరైన సర్వేయర్లు



(మొదటి పేజీ తరువాయి...)

చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభ్యర్థులకు మొత్తం 50 రోజుల పని దినాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులను రెండు బ్యాచులుగా విభజించి ఉదయం పూట థియరీ తరగతులు నిర్వహిస్తారని, మధ్యాహ్నం క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి సర్వేపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరైన అభ్యర్థుల విద్యా అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు సర్వేకు సంబంధించిన గొలుసులు, క్రాస్ స్టాప్, క్యాలిక్యులేటర్, స్కేల్, పెన్సిల్, నోట్ బుక్స్ తో పాటు స్టడీ మెటీరియల్ కు సంబంధించిన కిట్లను అందించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాల ఏడి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్ , మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సు భద్రమేనా..?

**కొత్తగూడెం, మే 26, ప్రజాజ్యోతి :** రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థుల కోసం సంసిద్ధంగా ఉన్న పాఠశాలల బస్సుల సామర్థ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ బస్సుల నిర్వహణలో ఆవగింజంత నిర్లక్ష్యం కొండంత ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే పల్లె ప్రాంతంలో విద్యార్థులు కార్పోరేట్ స్థాయి పాఠశాలలకు రప్పించేందుకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రంగుల ప్రపంచాన్ని చూపిస్తూ అన్ని హంగులతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని విద్యార్థులను సురక్షితంగా దూర ప్రాంతంలో ఉన్న వారి వారి ఇంటి దగ్గరి నుంచి పాఠశాలకు చేర్చి తిరిగి ఇంటికి పంపించే బాధ్యత మా పాఠశాలదే అని అందుకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థుల తల్లితండ్రులకు చెప్పినంతగా నిబంధనలను పాటించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారు. ఆయా పాఠశాలకు సంబంధించిన బస్సులు కనీస సామర్థ్యాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. బస్సులో ప్రయాణించే విద్యార్థులకు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఈ ప్రమాదాలను నివారించేందుకు ప్రతీ ఏడాది విద్యా సంవత్సరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల నిర్వాహకులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు పాతరేసి రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంగించి విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదాలను తెచ్చి పెడుతున్న పాఠశాలలో నిర్వహిస్తున్న బస్సులకు సామార్థ్యత ప్రామాణికను పాటించక పోవడమే ప్రధాన కారణమని రవాణా శాఖ చెప్పుకొస్తుంది. ఇలాంటి విషయంలో ఆ శాఖ కరువుగా వ్యవహరిస్తున్నప్పటికీ యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణికి బస్సుల రూపంలో విద్యార్థుల నిండు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. కదిలే బస్సులు బ్రేక్ ఫేల్ అవ్వడం . ఎదురెదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టడం . అతి వేగంగా నడుపుతూ లోయల్లో పడేయడం. బస్సులు వేగంగా వెళ్తూ బ్రేకులు పడక పోవడం. బస్సు నడిపే డ్రైవరుకు అనుభవం లేకపోవడం వంటి నిబంధన వ్యవహారాలు చేస్తున్న చిన్న తప్పిదాల వల్లే కొండంత ప్రమాదకరంగా మారుతున్నాయి. బస్సుల రూపంలో మృత్యువు కబలించి విద్యార్థుల ప్రాణాలు పోతున్నప్పటికీ అందుకు బాధ్యులు ఎవరో వారి శిక్ష ఎవరు వేస్తారనేది విద్యార్థుల తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు అత్యధిక ఫీజులు, పాఠశాల బస్సుల ఫీజుల రూపంలో బాధుడే బాదుడని తల్లితండ్రులు వాపోతున్నారు.

### పాఠశాల బస్సులకు ఈ నిబంధనలు తప్పనిసరి

- పాఠశాల బస్సు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి
- పాఠశాలకు సంబంధించిన చిరునామా ఖచ్చితత్వమై ఉండాలి
- ఐదు సంవత్సరాల అనుభవంతో పాటు బస్సు డ్రైవర్ కు హెవీ లైసెన్సు కలిగి ఉండాలి
- బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్సు, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలి
- బస్సు కిటికీలకు ప్రత్యేక గ్రిల్స్ ఏర్పాటు చేయాలి
- అగ్ని ప్రమాదాలు నివారణ కోసం ప్రత్యేక సామాగ్రిని కలిగి ఉండాలి
- ప్రమాదంలో ప్రాణాలు కాపాడుకునేందుకు తప్పనిసరిగా అత్యవసర మార్గాన్ని ఏర్పాటు చేయాలి
- విద్యార్థుల సౌకర్యార్థం బస్సుకు ఉన్న ఫుట్ ట్రస్ట్ భూమికి 3.25 ఎం ఎం కలిగి ఉండాలి
- సామర్థ్యతతో కూడిన హ్యాండ్ బ్రేక్ ఉండాలి
- బస్సుకు సంబంధించిన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి
- పాఠశాల బస్సుకు తప్పనిసరిగా కేర్ టేకర్ ను నియమించాలి
- బస్సుకు ప్రమాదం జరగకుండా డ్రైవర్ పక్కన సైడ్ మిర్రర్ ఉండాలి
- ప్రతీ ఏడాది ఫిట్ నెస్ తప్పనిసరిగా చేయించుకోవాలి
- రిజిస్ట్రేషన్ అయినంక కాలపరిమితి 15 సంవత్సరాలు నిండరాదు
- పరిమితమైన సీట్లతో సరిపడ విద్యార్థులను కూర్చోనే విధంగా చూడాలి
- బస్సు పై భాగానా హంబర్ ఫ్లాష్ లైట్లు ఏర్పాటు చేయాలి
- పాఠశాల బస్సు చిహ్నంగా పసుపు రంగు కలిగి ఉండాలి
- ప్రమాదాలు జరగకుండా బస్సు ముందు భాగానా సిల్వర్ కలర్ తో స్టిక్కరింగ్ కలిగి ఉండాలి
- వెనుక భాగాన రెడ్ స్టిక్కరింగ్ ఉండాలి
- ఇదే పాఠశాల బస్సు సూచికగా ఆ బస్సుపై పాఠశాల పేరు విద్యార్థుల ఫోటోలతో ఉన్న స్టిక్కరింగ్ ఉండాలి

### నిబంధనలు ఉల్లంగించిన వారిపై చర్యలు తప్పవు

- **జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ**

ప్రమాదాలను నివారించేందుకు విద్యార్థుల క్షేమం కోసం రవాణా శాఖ హెచ్చరించిన నిబంధనలు ఆయా పాఠశాల యాజమాన్యాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. ఎప్పటికప్పుడు పాఠశాల బస్సుల ఫిట్నెస్ ను గమనించాలని , అనుభవం కలిగిన డ్రైవర్ ను ఏర్పాటు చేయాలని బస్సులో విద్యార్థుల సౌకర్యం కోసం ఏర్పాటు చేయాల్సిన పలు నిబంధనలను ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాటించాలి. బస్సుల రూపంలో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం సంభవిస్తే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషిచేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎక్కువశాతం పోడుభూములు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, మత్స్యకార సొసైటీల అనుమతి, వ్యవసాయానికి కరెంటు, బోరు, మోటారు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించడం కోసం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థికసాయం కోసం వచ్చినట్లు తెలిపారు. గిరిజన దర్బార్లో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఎస్ఎసీ రవీంద్రనాథ్, ఈఈ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్వో భాస్కరన్, ఏపీవో పవర్ వేణుగోపాల్, డీటీఆర్వో ఎస్ఆర్ లక్ష్మి నారాయణ, డీటీఎల్టీఆర్ మణిధర్, హెచ్ఎన్టీసీ ఉదయ్కుమార్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూయ, సిబ్బంది భద్రమ్మ, భార్గవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆర్టిసి బస్సు, పలు గ్రామాలలో సిసి రోడ్లు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు . ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికికృషి చేస్తానన్నారు. నల్లచిలక గుండాల ఎస్ టి కాలనీ మఠం లంక వేపలగడ్డ గ్రామాలలో ఇటీవల నిర్మించిన ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ సిసి రోడ్లను ప్రారంభించారు . ఎమ్మెల్యే వెంట మండల అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .





# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- **అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 26, ప్రజా జ్యోతి :** సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్లవరం గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న లింగం నితిక్ రెడ్డి, తండ్రి శ్రీనివాసరెడ్డి వికలాంగుడు అయిన తనకు వికలాంగుల పింఛను మంజూరు కొరకు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఎండార్స్ చేశారు. పాల్వంచ చెందిన జక్కుల రాము , తన తండ్రి ఉప్పలయ్య ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని , అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తన దరఖాస్తును తిరస్కరించారని, వికలాంగుడు అయిన తనకు వికలాంగుల కోటాలో రుణం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ చేశారు.

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న పావురాల రామ తులసమ్మ తాను రజక కులస్తురాలని అని తాను తమ కులవృత్తి ఇస్త్రీ పని చేసుకుంటూ తన ముగ్గురు కూతుర్లను పోషించుకుంటున్నానని, కావున ఇస్త్రీ పనిచేసుకునుట కోసం పాల్వంచ మున్సిపాలిటీ మార్కెట్ కాంప్లెక్స్ లో ఒక గదిని కేటాయించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మునిసిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం గాంధీనగర్ లో నివాసం ఉంటున్న నడిగిరి మణికంఠ తాను హీమోఫీలియా అనే వ్యాధితో బాధపడుతున్నానని, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలి తొడ భాగం విరిగి ఎలాంటి పని చేసుకోలేకపోతున్నానని కావున తనకు వికలాంగుల పింఛన్ దరఖాస్తు చేసుకున్నందుకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యశాఖ అధికారికి అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఎండార్స్ చేశారు.

భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలో నివాసం ఉంటున్న సోళ్ళ రత్నమ్మ, భర్త సుందరరావు తమకు అశ్వాపురం మండలం చింతిరియాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 80/3,80/4 లలో ఎకరం మూడు గుంటల భూమి ఉందని, ఇట్టి భూమి తన పెద్ద అక్క యాడెల్లి మరియమ్మ ఉండగా ఆమె చనిపోయినందున తన అక్క పేరుమీద ఉన్న పట్టా భూమిని వారి పేరు మీద, వారసుల పేరు మీద పట్టా మార్పిడి చేయటం కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు. కార్యక్రమా నికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఇల్లందు, మే 26, ప్రజాజ్యోతి :** మండలంలోని మాణిక్యారం నుండి బోయి తండా మీదుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్నిత్వరితగతిన ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. తమ సమస్యకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు ఉల్లింగ సతీష్, హరినాథ్ బాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రం అందజేత

**భద్రాచలం, మే 26(ప్రజాజ్యోతి ) :** భద్రాచలంలో 30 ఏళ్లుగా కార్యాలయం సహాయకునిగా పనిచేసి 2023లో అనారోగ్యంతో మృతిచెందిన లక్ష్మయ్య కుమారుడు గణేష్ కు సోమవారం ఐటీడీఏ పీవో రాహుల్ తన కార్యాలయంలో కారుణ్య నియామకం పత్రాన్ని అందజేశారు. లక్ష్మయ్య భార్య లక్ష్మి సమక్షంలో తన కుమారుడికి గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్య దర్శి శరత్ అనుమతి ప్రకారం కార్యాలయ సహాయకునిగా పనిచేసేందుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఐటీడీఏ పరిపాలనాధికారి సున్నం రాంబాబు, ఐటీడే మేనేజర్ ఆదినారాయణలు పాల్గొన్నారు.



## రెమ్యునరేషన్ ఇప్పించండి : టిపిటిఎఫ్



**భద్రాచలం టౌన్, మే 26, ప్రజాజ్యోతి :** డీఎస్సీ 2008 అభ్యర్థులను కాంట్రాక్టు పద్ధతిన తాత్కాలికంగా రూ.31040/– లు కన్సాలిడేటెడ్ రెమ్యూనరేషన్ తో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియమింపబడిన వారికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 23 వరకు రెమ్యూనరేషన్ సంబంధిత ఉన్నతాధికారుల నుండి ఇప్పించాలని, అంతవరకు వారి కుటుంబ ఆర్థిక వెసులుబాటు కొరకు ఐటీడీఏ నుండి కొంత మొత్తంలో అడ్వాన్స్ గా ఇవ్వాలని, రాబోవు 2025 – 26 విద్యా సంవత్సరానికి వీరిని రీ ఎంగేజ్ ఆదేశాలను ఇప్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) నాయకులు, బాధిత ఉపాధ్యాయులతో ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ భద్రాచలం గారిని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ భద్రాచలం సానుకూలంగా స్పందించినారు. అనంతరం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బు టారి రాజు మాట్లాడుతూ..... ప్రభుత్వ శ్రమ దోపిడీ విధానాలలో మరొక రూపంలో కాంట్రాక్టు పద్ధతిన ఉపాధ్యాయుల నియామకాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఆనాటి నోటిఫికేషన్ ప్రకారం జనవరి 2009 లో నియమింపబడవలసిన వీరిని ఫిబ్రవరి 2025లో స్కేల్ పోస్టులో నియమించకుండా ప్రతినెల రూ.31040/– లు కన్సాలిడేటెడ్ రెమ్యూనరేషన్ గా చెల్లించే విధంగా నియమింపబడటం, వేసవి సెలవులలో వీరిని టెర్మినేట్ చేయడం దుర్మార్గమని అన్నారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి మాట్లాడుతూ.... గత విద్యా సంవత్సరం చివరి రోజున టర్మినేట్ చేయబడిన ఈ కాంట్రాక్టు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను బడిబాట కార్యక్రమం ఉన్నందున జూన్ మొదటి తేదీ నుండే రీ ఎంగేజ్ చేసుకోవలసిన అవసరం ఉన్నదని, విద్యార్థుల ఎన్రోల్మెంట్ తదితర బడిబాట కార్యక్రమాలలో కూడా వీరి సర్వీసును, భాగస్వామ్యమును కూడా ఉపయోగించుకుంటే బాగుంటుందని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయ ప్రతినిధులు ఎల్.రవి, వి.ముత్యాలరావు, బి.బాబులాల్, బి.కృష్ణకుమారి, బి.చిన్న, ఆర్.రాధాకుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి




**ఇల్లందు, మే 26, ప్రజాజ్యోతి :** జూన్ 2న జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సేవా అధ్యక్షురాలు వీసం రమ కోరారు. సోమవారం స్థానిక వైసీఓఏ క్లబ్ లో జరిగిన సేవాసమితి సభ్యుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా స్టాల్స్, తెలంగాణా పరుగు మొదలగు వాటిలో సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, సింగరేణి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన డిసిహెచ్ఎస్



**ఇల్లందు, మే 26, ప్రజాజ్యోతి:** ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను సోమవారం డిసిహెచ్ఎస్ డా. రవిబాబు సందర్శించారు. గత రెండు రోజుల క్రితం కాయకల్ప బృందం ఇల్లందు ప్రభుత్వం వైద్యశాల సందర్శించి, వైద్యశాలలో వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. కాయకల్ప బృందం మరో మారు సందర్శించనున్నందున వైద్యశాలలో రోగులకు అందుతున్న చికిత్స, సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా. రామ్ నివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ చార్జీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే



**ఇల్లందు, మే 26, ప్రజాజ్యోతి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి, పోలీసుల లాఠీచార్జ్ కు బాధ్యత లేని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆరోపించారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత రాష్ట్ర సమితి నాయకులపై దాడులు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంపై దాడికి యత్నించిన కాంగ్రెస్ గుండాలను వదిలిపెట్టి అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై లాఠీ చార్జి చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కినప్పటి నుంచి అన్యాయాన్ని ఎదిరించిన ప్రతిచోట పోలీసులతో లాఠీచార్జీ చేయిస్తుందని, మొన్న లగచర్లలో అమాయక గిరిజనులపై లాఠీచార్జి చేయడంతో పాటు, హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కూడా అడ్డుకున్న విద్యార్థులపై కూడా పోలీసులతో లాఠీచార్జి చేయడమనేది బాధ్యతలేని సర్కారు వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పోలీసులతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని, భవిష్యత్తులో తగిన రీతిలో కచ్చితంగా సమాధానం చెప్పి తీరుతారని హెచ్చరించారు.

## రైతులను దగా చేస్తున్న నకిలి విత్తనాలను అరికట్టాలి

- సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి



**కొత్తగూడెం, మే 26, ప్రజాజ్యోతి :** వ్యవసాయ సీజన్ ఆరంభంలో అధిక దిగుబడులు కోసం విత్తనాలపై ఆధారపడ్డ చిన్న సన్నకారు రైతులను దగా చేస్తూ కొందరు ఎరువులు పురుగు మందుల వ్యాపారులు నకిలీ విత్తనాలను అంటగడుతున్నారని రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోమవారం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో ఎక్కువగా ఏజెన్సీ గ్రామాలు ఉన్నాయని ఆయా గ్రామాలలో వేలాదిగా రైతులు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి రైతులపై నకిలీ విత్తన బెడదను నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలల్లో పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తున్న చిన్న సన్నకారు రైతులు సైతం ఈ కంపెనీ గల విత్తనాలు వేస్తే అధిక దిగుబడులు వస్తాయనే ఆశ చూపి నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారుల మాటలు నమ్మి, నకిలీ విత్తనాలు వేసి పంట దిగుబడి రాక చేసిన అప్పులు తీర్చలేక కొందరు రైతులు ఆత్మహత్యకు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టి రైతుల ప్రాణాలను కాపాడాలని విత్తనాలతో మోస పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవేలాల్ బంజారా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భట్టు వీరన్న నాయక్, కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, దారావత్ నాగరాజు, బోడా మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి,మే 26:** బూర్గంపాడు మండలం సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో సోమవారం నాడు అన్ని షిఫ్ట్ లల్లో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీ పిఎస్పీడీపీ కర్మాగారంలో పెండింగ్ సమస్యలపై యాజమాన్యాన్ని , రికగ్నైసేడ్ యూనియన్ని ప్రశ్నిస్తూ గేటు మీటింగ్ నిర్వహించారు. కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు యారం, పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ లో ఉన్న ప్రామోషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, 13 వ వేతన ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు యూనియన్ ఆగడాలు రోజుకు రోజు శృతిమించిపోతున్నాయన్నారు. 13వ వేతన ఒప్పందం ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం వేతన ఒప్పంద కాలం 4 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి యాజమాన్యం గుర్తింపు సంఘం మధ్య చీకటి ఒప్పందాలే కారణమన్నారు. అనంతరం నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి , యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినామాలతో నిరసన తెలియజేశారు. రాసుకున్నటువంటి ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం, ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత కోటర్స్ కి కౌన్సిలింగ్ చేసి కార్మికులకు ఇప్పించాలని, ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.




# ఛలో ఖమ్మం..

- గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ
- గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణకు ఆహ్వానం

**పాల్వంచ(రూరల్), మే 26, ప్రజా జ్యోతి :** గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు జూన్ నెల08వ తేదీ ఆదివారం రోజున, ఉదయం గం.11:00 ని.లకు,వేదికగా( ఐ యం ఏ) హాల్,పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా,ఖమ్మం జరుగనున్న సమావేశానికి గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ హాజరు కావాలని ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా నంగారాభేరి –లంబాడి హక్కుల పోరాట సమితి ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ. షెడ్యూల్ ట్రైబ్స్ కు 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి. రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి,పోడు భూములకు పట్టాలు,లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి.ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జి.వో.యం స్.నెంబర్.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.మైదాన ప్రాంతంలో స్ టీ (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ.టీ.డి.ఏ. ఏర్పాటు చేయాలి.నూతనంగా ఏర్పాటైన స్ టీ తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి.గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలని.సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.షెడ్యూల్ ట్రైబ్స్ లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి.నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు,మేధావులు,విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని.ఈ కార్యక్రమంలో నంగారాభేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్.గిరిజన ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ ప్రకాష్ దొర.(ల్ హె పి స్)జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్.సాయి నాయక్.గని నాయక్. తదితరులు పాల్గొన్నారు.



## కిన్నెరసాని వాగుపై వంతెన నిర్మించాలని వినతి

**గుండాల,మే 26, ప్రజా జ్యోతి :** గొడవపంచ గ్రామ సమీపంలోని కిన్నెరసాని వాగుపై ఐ లెవెల్ వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే పాయం కు న్యూ డెమోక్రసీ నాయకుడు పరిషిక రవి వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కలిసి న్యూడెమోక్రసీ నాయకులు పరిష్క రవి తేజ గ్రామ రహదారిపై ఉన్న కిన్నెరసాని వాగుపై హై లెవెల్ వంత నిర్మించాలని ఆయనను కలిసి సమస్యను సమస్యను వివరించినట్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు నిత్యం లో లెవెల్ వంతెన పై వర్షకాలం వస్తే దాటలేక ఇబ్బంది పడుతున్నారని, ఈ వంతెన దాటితేనే కొడవటాజ నాగారం ,నడిమిగుడెం, సజ్జలబోడు, దొంగతోవు, పాలగుడం, గ్రామాలు ఉన్నా యని, ఈ ప్రజలు అనునిత్యం గుండాలకు రావాలంటే వర్షాకాలం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను త్వరితగ పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు . కొడవటం చే గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ గ్రామాలలో ఉన్న అంతర్గత రోడ్లను నిర్మించాలని ఏడు మొలకల వాగు చెక్ డ్యామ్ లో ఇసుకమేటను తొలగించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి.



## ఏకలవ్య మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్



**భద్రాచలం, మే 26(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని ఏకలవ్య గిరిజన రెసిడెన్షియల్ స్కూల్లో 2025–26 విద్యాసంవత్సరానికి జూనియర్ ఇంటర్లో 302 సీట్ల భర్తీకోసం సోమవారం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన కళాశాల ప్రిన్సిపాల్ వందనాబి దాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్సీవో అరుణకుమారి, ఈఎంఆర్ఎస్ కళాశాలల కన్వీనర్ నాగేశ్వరరావులు హాజరవ్వగా 302 సీట్లకు 577 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో స్పాట్ కౌన్సిలింగ్కు హాజరయ్యారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 302 సీట్లకు సంబంధించి విద్యార్థినీ, విద్యార్థుల ఎంపిక ప్రక్రియ పూర్తవ్వగా సీట్లను భర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గండుగులపల్లి,పాల్వంచ,గుండాల,దుమ్ముగూడెం ఈఎంఆర్ఎస్ కళాశాలల బాధ్యులు విజయ్కుమార్, సంజయ్ మల్కర్, ప్రశాంత్అత్, నితిన్సింగ్, విజయేంద్రసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత

- రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించాలి
- రెండు లక్షల రుణమాఫీ చేయాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐకెఎంఎస్ నాయకులు

**టేకులపల్లి,మే26,ప్రజాజ్యోతి:** మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఏఐకెఎంఎస్ నాయకులు గుమ్మడి మారయ్య ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి ఎమ్మార్వో పి.ముత్తయ్యకు వినతి పత్రం అందజేశారు.అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఉప్పరబోయిన రాంమ్మూర్తి, కొమరం సత్యనారాయణ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలను మార్కెట్లోకి రాకుండా వ్యవసాయ అధికారులు, పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. సకాలంలో రైతులకు ఎరువులు పురుగు మందులు నాణ్యమైన విత్తనాలను తక్షణమే రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలను ప్రభుత్వాలు ప్రకటించకుండా రైతులు అన్ని రకాలుగా మోసం చేసి లబ్ధి పొందిందని అన్నారు,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దేశానికి రైతే వెన్నుముక, దేశానికి రారాజు, రైతు లేనిదే రాజ్యం లేదని, పాలకులు చెప్పేటటువంటి మాటలు ఏమైనవని పాలకులను ప్రశ్నించారు.? అవి ఎన్నికల ముందు వాళ్ల పబ్బం గడుపుకోవటం కోసం రైతులని వంచించి, దగా చేసి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మొండిచెయ్యి చూపెట్టి అధికారం చేపట్టారని వారు ఆరోపించారు. రైతులని కూలీలని ఆదమర్చి రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తూ, రైతు ఆత్మహత్యలకు పురుగుతున్నటువంటి పరిస్థితి నెలకొని ఉందని, ఇట్లాంటి దయానియమైనటువంటి స్థితిలో రైతు కూలీలు తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, తమ రెక్కల కష్టం దక్కాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, 2 లక్షల రుణమాఫీ రైతుబంధు 15లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు తక్షణమే ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర బుచ్చమ్మ, మంగ వెంకటమ్మ, రమ, మౌనిక, శ్రీను, వెంకన్న, ధనంజయ, సుమన్, పి వై ఎల్ జిల్లా నాయకులు గుగ్గిల పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆళ్ళపల్లి మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

- **నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీల.**
- **నాణ్యత లోపాలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలి.**





**ఆళ్ళపల్లి.మే26.ప్రజాజ్యోతి** మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు రాయపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పెండకట్ల పాపారావు తండ్రి మాజీ సర్పంచ్ పోతయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు అనంతరం రాయపాడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించారు గృహ నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని అందుకు సంబంధించిన అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం ఇంటి గోడల నిర్మాణం జరగడంలేదని అధికారుల పర్యవేక్షణ లోపించింది అన్నారు. పేద వాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహాలు నాణ్యత లోపంతో నిర్మించడం వల్ల ముందు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని అధికారులు నిర్మాణాలను దగ్గరుండి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్ మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య భరత్ గుండాల నాయకులు ఖదీర్ కిరణ్ అశోక్ పాల్గొన్నారు.

## శివాలయంలో సోమవారం సందర్భంగా మహా అన్నదానం

**అన్నపురెడ్డిపల్లి, మే 26, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేక కార్యక్రమాలు, ధూప సేవా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో చనుబండ గ్రామస్తులు ప్రసాదు, నవ్య కుటుంబీకులు స్వామివారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సుదూర ప్రాంత భక్తులు పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణ చంద్రరావు పులిహోర ప్రసాదమును భక్తులకు అందజేసి ఉన్నారు.స్వామివారి సేవలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ మేనేజర్ పివి రమణ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు.



# సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఎటు పోతున్నాయి.?

- **ఏజెన్సీ సాగు భూమికి నీటిని ప్రాధాన్య ఇవ్వాలి.**
- **పాలకులు సవితి ప్రేమ చూపించొద్దని కలెక్టర్ కి, జెసికి వినతిపత్రం అందజేత**



**టేకులపల్లి,మే26,ప్రజాజ్యోతి:** సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఎటు పోతున్నాయి అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివ నాయక్ మాకు తెలపాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి, జెసికి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్ ద్వారా ఇల్లందు నియోజకవర్గ సాగు అవసరాలు తీర్చాలని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని కొన్ని వేల రూపాయలతో రోల్లపాడు గ్రామంలో ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సస్యశ్యామలమవుతుందని గత పాలకులు చేసిన డిజైన్ ను ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిజైన్ మార్చడం వలన ఇల్లందు నియోజకవర్గ ప్రాంతానికి చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదని వారు ఆరోపించారు. ఏజెన్సీ రైతాంగం ఏం పాపం చేశారని పాలకులు వివక్షత చూపిస్తున్నారని వారు ప్రశ్నించారు. గోదావరి నది జలాలు రాత్రి కొత్తగూడెం జిల్లా తలాపన పోతున్న ఇటువంటి లాభం లేకపోవడం చాలా దురదృష్టకరమని వారు అన్నారు. గోదావరి నది పై నిర్మించే దుమ్ముగూడెం ప్రాజెక్టును స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2005 వ సంవత్సరంలో ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ పేరుతో శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు అని వారు అన్నారు. దానిని మరల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి రోల్లపాడు చెరువు వద్ద శంకుస్థాపన చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం ఉమ్మడి జిల్లా ల్లో ప్రతి పేద రైతు కు, ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రారంభించారు అని ఆరోపించారు. కానీ పాలకులు స్వార్థపూరిత ఆలోచనలతో ప్రాజెక్టు డిజైన్లను మార్పు చేసి ఏజెన్సీ ప్రాంతానికి అన్యాయం చేశారని వారు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ వల్ల మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లా పరిధిలో 26 మండలాలకు నీరు అందిస్తామని తర్వాత దశలో మిగతా ప్రాంతాలకు వర్తింప చేస్తామని టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు. 26 మండలాలలో 16 మండలాలు ఏజెన్సీ ప్రాంతాలు అయినప్పటికీ మైదాన ప్రాంతం 10 మండలాలు ఆయకట్టులో సగం కూడా ఉండదు అని అన్నారు.ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నది జలాల పై నిర్మించే సీతారాం ప్రాజెక్టు కాలువలవల్ల పంప్ హౌసు లు. సంపుల వల్ల ఏజెన్సీ ప్రాంత రైతాంగం భూములును నష్టపోతున్నారు సాగునీటి ప్రయోజనం అనువంత కూడా పొందలేకపోతున్నారు చట్టాలు ప్రాజెక్టుల కింద నష్టపోతున్న వారిని ప్రథమ లబ్ధిదారులుగా గుర్తించాలని చెబుతున్నాపాలకులుదానిని పెడచెవిన పెడుతున్నారు. గోదావరినది జాలాలను కృష్ణానది ఆయకట్ట గ్యారెంటీ కోసం తీసుకెళ్ల డం, కంటేముందు.ఇల్లందునియోజకవర్గప్రాంతనికి సాగునీరు అవసరాలు తీర్చాలని ఆ తరువాతే బయటి ప్రాంతాలకి తీసుకెళ్లాలని ఏజెన్సీ రైతాంగం ప్రతిఘటిస్తుంది ఇకనైనా ప్రజా ప్రతినిధులు నోరు విప్పాలని ముందుగా జిల్లా మంత్రివర్యులకు ఎమ్మెల్యేలకు ఏజెన్సీ ప్రాంత సాగునీరుసాధనకోసం గోదావరి జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరి ఇల్లందు నియోజకవర్గం సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించాలని కలెక్టర్ కి ,జెసి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో , జిల్లా అధ్యక్షుడు శివ నాయక్, రాష్ట్ర నాయకులు ధరావతు కృష్ణ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బట్టు హుస్సేన్ నాయక్, వంశీ నాయక్ ,రాజు నాయక్ ,విజయ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్ ,నరేష్ నాయక్, తదితరులుపాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భద్రాచలం, ప్రజాజ్యోతి మే 26(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని భద్రాచలం, వెంకటాపురం మండలాలకు చెందిన వారు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ కి అప్లై చేయగా చెక్కులను పంపిణీ చేశారు. పిల్ల. నయమ్ 36,000, భద్రాచలం, పేరల. సుశీల 16,000రూ,,లు భద్రాచలం, జజ్జువి. సూర్యారావు 17,000రూ,,లు వెంకటాపురం చొప్పున వారికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్ , మే 26(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామి వారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడామండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్ధప్రసాదాలు అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లు పట్టివేత

- **మద్యం బాటిళ్ల విలువ రూ. 3.07 లక్షలు**
- **ఒకరిపై కేసు నమోదు**

**ఇల్లందు, మే 26, ప్రజాజ్యోతి :** అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను సోమవారం ఇల్లందు పోలీసులు పట్టుకున్నారు. ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పక్కా సమాచారం మేరకు మహబూబాబాద్ రోడ్ లో గల చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వస్తున్న ఎర్టిగా వెహికల్ నెంబర్ టిఎస్ 28 ఎం 7477 వావానాన్ని ఆపి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆ వాహనంలో అక్రమ మద్యం బాటిల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. ఇంపీరియల్ బ్లూ ఆరు బాక్సులు, ఎంసీ విస్కీ 4 బాక్సులు, రాయల్ స్టాగ్ క్వార్టర్ ఒక బాక్స్, మెన్షన్ హౌస్ బ్రాందీ 7 బాక్సులు, ఆఫీసర్ ఛాయిస్ 5 బాక్సులు, 5 నాకౌట్ బీర్ బాక్సులు, 5 కింగ్ ఫిషర్ బీర్ బాక్సులు, 16 కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ బాక్సులు, 5 5000 బీర్ బాక్స్ లు, డీకే క్వార్టర్ 192 బాటిల్స్, విడిగా ఉన్న మ్యాన్షన్ హౌస్ 20 క్వాటర్ బాటిల్స్, 10 రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్, 20 ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ లను స్వాధీనం చేసుకోని పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. మణుగూరు కు చెందిన బోడ బాలాజీ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పట్టుబడిన మద్యం విలువ రూ. 3.07 లక్షలు ఉంటుందని తెలిపారు.

